## వైద్య శిబిరానికి స్పందన



కార్యక్రమంలో నిర్వాహకులు, వైద్యులు, అధ్యాపకులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జేఎన్‌టీయూ ఆడిటోరియంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని వర్సిటీ రెక్టార్ డాక్టర్ కె.విజయ్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. వివిధ ఆసుపత్రుల నుంచి వచ్చిన వైద్యులు విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధి రమణారెడ్డి, అధ్యాపకురాలు డాక్టర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.





జేఎన్‌టీయూలో 2000 సంవత్సరంలో ఈసీఈ, ఈఈఈ చదివినవారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో శనివారం రెండు వేర్వేరు విభాగాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశాలు ఉత్సాహంగా జరిగాయి. ఈసీఈ విభాగానికి చెందిన 2000వ సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకున్నారు. మరో కార్యక్రమంలో ఈఈఈ బ్రాంచ్ 2000వ సంవత్సరం పూర్వ విద్యార్థులు సమావేశమై సందడి చేశారు. అప్పటి తీపి జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నారు. కళాశాలలో వచ్చిన మార్పులను పరిశీలించారు. ప్రయోగశాలలను సందర్శించారు. అప్పుడు పాఠాలు చెప్పిన అధ్యాపకులు.. ప్రస్తుత అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ అలుమ్ని డైరెక్టర్ డాక్టర్ పి.భ్రమర, ఈసీఈ, ఈఈఈ విభాగాధిపతులు మాధవీకుమారి, కె.ఫణిశ్రీ, అధ్యాపకులు సత్యవతి, సూర్యకళావతి, నారాయణ, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో ఉచిత వైద్య శిబిరం

బాలానగర్: ఆరోగ్యంపై అవగాహన కలిగినపుడే వ్యాధుల భారిన పడకుండా ఉంటామని జేఎన్‌టీయూహెచ్ రెక్టార్ కె. విజయకుమార్ రెడ్డి అన్నారు. శనివారం జేఎన్‌టీయూలోని ఆడిటోరియంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 800 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారుగా పది హాస్పిటల్స్‌కు చెందిన వైద్యులు శిబిరంలో వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఈసెట్‌లో 3,719 సీట్లు ఖాళీ

## తుది విడత సీట్ల కేటాయింపు.. మొత్తంగా 10వేలకు పైగా సీట్ల భర్తీ

హైదరాబాద్, జూలై 19 (నమస్తే తెలంగాణ) : పాలిటెక్నిక్, బీఎస్సీ గణితం కోర్సులు పూర్తిచేసిన వారికి బీటెక్ సెకండియర్‌లో ప్రవేశాలు కల్పించే టీజీ ఈసెట్ తుది విడత సీట్లను శనివారం కేటాయించారు. రెండు విడతల కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత ఇంజినీరింగ్‌లో 10,129(80.27%), ఫార్మసీలో 57(4.42%) మంది చొప్పున మొత్తం 10,186 మంది విద్యార్థులు సీట్లను దక్కించుకున్నారు. ఈ సారి ఇంజినీరింగ్‌లో 2,489, ఫార్మసీలో 1,230 చొప్పున 3,719 సీట్లు భర్తీ కాలేదు. సీట్లు పొందిన వారు ఈ నెల 20లోపు ఫీజు చెల్లించి, సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. 22లోపు కాలేజీల్లో ప్రత్యక్షంగా రిపోర్ట్‌చేయాలి. ఈ సారి ఫార్మసీకి డిమాండ్ అంతంత మాత్రంగానే ఉంది. ఫార్మసీలో 1,287 సీట్లకు, కేవలం 57 సీట్లు మాత్రమే నిండగా, 1,230 సీట్లు నిండలేదు. ఒక ప్రైవేట్ యూనివర్సిటీలో 11 సీట్లుంటే ఒక్కటి కూడా నిండకపోవడం గమనార్హం. ఇక 6 వర్సిటీ కాలేజీల్లో 69 సీట్లకు కేవలం 27 సీట్లు, 116 ప్రైవేట్ కాలేజీల్లో 1,287 సీట్లకు 30 సీట్లు మాత్రమే నిండాయి. ఇంజినీరింగ్ బ్రాంచీలవారీగా భర్తీ అయిన సీట్లను పరిశీలిస్తే సీఎస్ఈ తత్సమాన బ్రాంచీల్లో 72.56%, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్‌లో 98.30%, సివిల్, మెకానికల్ తత్సమాన బ్రాంచీల్లో 99.50%, ఇతర బ్రాంచీల్లో 80.27% చొప్పున సీట్లు నిండాయి.

# జేఎన్టీయూహెచ్‌లో ఉచిత వైద్య శిబిరం



కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 19:జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం రెక్టర్ విజయకుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముందస్తుగా ఆరోగ్య పరిక్షలు చేయించుకోవడం వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు.